జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 29, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

## శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి, మరో ఇద్దరికీ తీవ్రగాయాలు
- కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు





7లో..

### ఫ్యూచర్ సిటీని న్యూయార్క్ సిటీ కన్నా

# అద్భుతంగా చేస్తా





- ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ కృషి
- ప్రపంచం చెప్పుకునే విధంగా ఫ్యూచర్ సిటీని నిర్మిద్దాం
- ఫ్యూచర్ సిటీ ని అడ్డుకునే కుట్ర చేస్తున్న ప్రతిపక్షాలు
- -ఫ్యూచర్ సిటీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన తెలంగాణ
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

మహేశ్వరం, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి) ఫ్యూచర్ సిటీని న్యూయార్క్ సిటీ కన్నా అద్భుతంగా చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగ తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అందుకు మీ అందరి సహకారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట్ లో భారత్ ఫ్యూచర్ సిటీలో మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడాని అన్నారు. చాలా మంది కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారు. నోటికొచ్చింది మాట్లాడుతున్నారు. ఇక్కడ నాకేదో భూములు ఉన్నాయని అందుకే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇది నా కోసమో, నా కుటుంబం కోసమో కాదు భవిష్యత్ తరాల భవిష్యత్తు కోసం చేపట్టిన కార్యం అన్నారు.


వివరాలు 5లో..

### శంషాబాద్ విమానాశ్రయంలో

## కస్టమ్స్ అధికారుల తనిఖీలు

- బ్యాంకాక్ నుంచి వచ్చిన వ్యక్తి అరెస్టు
- వ్యక్తి వద్ద విదేశీ వన్యప్రాణులు స్వాధీనం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుంచి వన్యప్రాణులు తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో



### దుర్గామాత ఆశీస్సులు

## ప్రతి ఒక్కరిపై ఉండాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- బండ్లగూడ జాగిర్, నార్సింగి లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు

6లో



# సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లి

## దేశంలో రెండో గ్రామం దక్షిణ భారత దేశంలో మొదటి గ్రామం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గుర్తింపు పొందనుంది. నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలో అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామం ఉంది. దేశంలో రెండో గ్రామంగా, దక్షిణ భారతదేశంలో మొదటి గ్రామంగా తీర్చిదిద్దుటకు చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. తెలంగాణ రెడ్ కో ద్వారా రూ 10.53 కోట్లతో 514 ఇండ్లతో, పాటు 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి ఇంటికి 3 కె డబ్ల్యూ స్థాపిత సామర్థ్యంతో 480 ఇండ్లకు సౌర విద్యుత్ వసతిని కల్పించారు. అలాగే 60 కె డబ్ల్యూ సామర్థ్యం కలిగిన 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ పరికరాలు బిగించారు. మొత్తం సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 1,500 కె డబ్ల్యూ ఉన్నది. మట్టి గోడలతో ఉన్న 34 ఇండ్ల కుటుంబాలు కూడా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇండ్ల పైన సౌర విద్యుత్ పరికరాలు బిగించనున్నట్లు టి జి ఆర్ఈడిసిఓ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ కె. మనోహర్ రెడ్డి తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామం సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 10.53 కోట్లు. అందులో రూ. 7.96 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు కేటాయించారు. సౌర విద్యుత్ కు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ. 3.56 కోట్లు , ఎం/ఎస్ ప్రీమియర్ ఎనర్జీస్ కంపెనీ నుండి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులనుండి రూ 4.092 కోట్లు భరించారు. మరో రూ 2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేశారు. ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. (ప్రతి %ఖఔ% కు 120 యూనిట్స్ అవుతుంది) ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను , ఇంటి వినియోగానికి పోగా, మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. గ్రిడ్ కు పంపే విద్యుత్ యూనిట్ కు రూ 5.25 చొప్పున చెల్లించుటకు లబ్దిదారులతో విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకున్నది. సెప్టెంబర్ నెలలో విద్యుత్ గ్రిడ్ కు గ్రామం మొత్తం నుండి సుమారు ఒక లక్ష యూనిట్స్ విద్యుత్ ఎగుమతి అయింది. తద్వారా రూ 5 లక్షలు ఆదాయాన్ని గ్రామస్తులు ఒక నెలలోనే ఆర్జించారు.

# ఆటో యూనియన్ కి మద్దతుగా మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లిలో ఎచ్ సి యూ డిపో ఎదురుగా ఉన్న ఆటో యూనియన్ కార్మికులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ లోని ఆటోలన్నిటికీ దసరా పండుగ పోస్టర్ ను మారబోయిన రవి యాదవ్ చేతుల మీదుగా అతికించి దసరా పండగ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఆటో కార్మికులకు పథకాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆటో కార్మికులను మోసం చేస్తుంది, కావున ఆటో కార్మికులందరికీ న్యాయం చేయడానికి, వారి యొక్క కష్టసుఖాలను బిఆర్ఎస్ నాయకత్వం ముందుండి చూస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ లీడర్ వేముల మారన్న, పరశురాముడు యాదవ్, సజుభాయ్, సైదులు, ఎల్ల స్వామి, శామప్ప, కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, శంకర్, కొండకల్ శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ్, వెంకట్ రెడ్డి, నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్, మున్నా, సురేష్ యాదవ్, సతి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, వద్దే శ్రినివాస్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్, రాజు, వెంకట్ యాదవ్, బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి, ఆటో యూనియన్ కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

## పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా వెన్నెముద్దల బతుకమ్మ వేడుక సంబరాలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని కార్పొరేషన్ చైర్మన్ లు జెరిపాటి జైపాల్, మెట్టు సాయి కిరణ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బండ జన్మభూమి కాలనీలో ఏర్పాటు చేసిన వెన్నెముద్దల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వెన్నెల ముద్ద బతుకమ్మ పండుగను విజయవంతం చేశారు.



# దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శ్ నగర్ లో, చందానగర్ డివిజన్ లోని శివాజీ నగర్ పలు కాలనీలలో ఆయా ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని చండీ హెూమం లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కే రాంచందర్, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నిమిషాంభ దేవి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి )** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పునస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి బోడుప్పల్ లోని పెంటా రెడ్డి కాలోని లో నిమిషాంభ దేవి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ లు నిరహించారు, ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొని భోజనం చేశారు, కమిటి సభ్యులు కొడిచర్ల శ్రీనివాస్, సెక్రటరీ అశోక్ వినోద్ టంగు శ్రీనివాస్, రమేష్, హేమ చందర్, శ్యామ్ శ్రీనివాస్, మోహన్ రెడ్డి ప్రవీణ్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

# భగత్ సింగ్ పోరాటం స్ఫూర్తిదాయకం

**- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**- బిజెపి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** భగత్ సింగ్ పోరాటం యువతకు స్ఫూర్తి దాయకమని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో భగత్ సింగ్ కాలనీ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బిజెపి సీనియర్ నేత పాండురంగారెడ్డి, బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడు తూ... స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. భగత్ సింగ్ తన 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం తన ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. యు వత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మధ ుసూదన్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, అభిలాష్, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, సాయి, మల్లేష్, కృష్ణ, శేఖర్ రెడ్డి భగత్ సింగ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మహా చండీ అలంకరణలో జ్ఞాన సరస్వతి మాత

**- హెూమ గుండాలతో శ్రీ మహా చండీ హెూమ నిర్వహణ**



**యాచారం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** జ్ఞానసరస్వతి దేవాలయం, నందివనపర్తిలో దేవి శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. జ్ఞానసరస్వతి మాత శనివారం మహా చండి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా 13 హెూమ గుండాలతో 34 మంది దంపతులతో శ్రీ మహా చండి హెూమం నిర్వహించారు. గత ఏడాది దేవి శరన్నవరాత్రులు, వార్షికోత్సవం, వసంత పంచమి రోజున అలంకరించిన చీరలకు వేలం నిర్వహించారు. వేలం ద్వారా వచ్చిన డబ్బులతో వచ్చే ఏడాదికి దేవి శరన్నవ రాత్రులు నిర్వహించనున్నట్లు చెప్పారు. పూర్ణాహుతి తర్వాత అన్నప్రసాద వితరణ చేశారు. గుణ సంపద గల వ్యక్తుల నిర్మాణానికి విద్యాలయాలు తోడ్పడాలని తద్వారా దేశ భవిష్యత్తు ఉజ్వలమవ్వాలన్న సదాశయ స్ఫూర్తితో అన్ని స్థాయిల విద్యాసంస్థలకు జ్ఞాన సరస్వతి దేవాలయం ద్వారా ఉచితంగా అమ్మవారి విగ్రహాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదావెంకట్, సమన్వయ మండలి సభ్యులు, శివ కుమార్, నిఖిల్, మూడేడ్ల వెంకట్ రెడ్డి, మాతృ మండలి సభ్యులు ఉన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నేతలు



**చేవెళ్ల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 126 వ ఎపిసోడ్ ను చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆదివారం వీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలోని ముఖ్య విషయాలు, సమస్యలు, వాటి పరిష్కారంతో పాటు, దేశ సంస్కృతి ప్రతిబింబించే అంశాలపై ప్రధాని మోడీ మాట్లాడారన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానమంత్రి దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారని అన్నారు. ప్రజలంతా స్వదేశీ వస్తువులని కొనుగోలు చేసి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## పూడూరులో ఘనంగా శరన్నవరాత్రులు

### - అన్నప్రసాద వితరణకు విశేష స్పందన



**మేడ్చల్, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలోని శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాతకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారిని హహ చండీ దేవి అలంకరణలో సుందరంగా అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్ష మాలదారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓనమ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** బీహెచ్ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనమ్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహాబలికి స్వాగతం పలుకుతూ... వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోణం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాధ్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, యువ నాయకులు పృథ్వీ రాజ్, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మెన్ శివ శంకరన్, ప్రెసిడెంట్ మధుసుధన్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, నాయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

**-ఎఫ్.బీ.హెచ్ అధ్యక్షులు ప్రో.మణికొండ వేదకుమార్**

**-ఎఫ్.బీ.హెచ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ నదుల దినోత్సవం**





**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్(ఎఫ్.బీ. హెచ్) అధ్యక్షులు ప్రో. మణికొండ వేదకుమార్ అన్నారు. అంతర్జాతీయ నదుల దినోత్సవం సందర్భంగా ఎఫ్.బీ. హెచ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్త తెలంగాణ చరిత్ర బృందం, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ గవర్నమెంట్ సిటీ కాలేజీ తో పాటుగా ఏడుపాయల దగ్గర మంజీరా నదిని బృంద సభ్యులు వీక్షించి నదితో నడక కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మణికొండ వేదకుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 100 దేశాల్లో జరుపుతున్న ఈ నదుల దినోత్సవాన్ని ఈ సంవత్సరానికి మెదక్ జిల్లాలోని ఏడుపాయల వద్ద మంజీరా నది సమక్షంలో జరిపినట్లు తెలిపారు. గ్రూప్-1 ఆఫీసర్ కరిపే రాజు, ఫోరం సభ్యుడు వేణుగోపాల్, నీటి నిల్వ పద్ధతుల ఎక్స్ పర్ట్ సుభాష్, సూపర్డిడెంట్ ఆఫ్ ఇంజనీర్ సర్ ఏం.వెంకటేశ్వర్లు, అంబటి వెంకన్న, బుర్ర సంతోష్, ఎఫ్.బీ. హెచ్ వైస్ ప్రెసిడెంట్ ఎం. హెచ్.రావు, మేనేజర్ ఖైజర్, డా.రమా, డా.పద్మ, సుతారావు వెంకటనారాయణ, నరేందర్, కేటీసీబీ సభ్యులు, తదితరులు పాల్గొని నేటి కాలుష్య ప్రపంచంలో నదుల ప్రాముఖ్యతను వివరించారు.

# ప్రపంచ హృదయ (గుండె) దినోత్సవ అవగాహన కార్యక్రమం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్స్ సిటిజెన్ భవన్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో, ప్రపంచ హృదయ (గుండె) దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని,సిటిజన్ హాస్పిటల్ నల్లగండ్ల వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పాతూరి అవినాష్ (కార్డియాలజిస్ట్) హాజరయ్యారు. వారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ.... పర్యావరణంలో వచ్చే పెను మార్పులతో,మారిన జీవనశైలితో,వ ానవుడు గుండె జబ్బులతో, సతమతమవుతున్నాడు. గుండె జబ్బులు రోజురోజుకు అధికమగుచున్నాయి. దీనితో ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగుతుంది. నష్ట నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ (హెచ్ డబ్ల్యు ఓ ) వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ వారు సంయుక్తంగా 2011వ సంవత్సరము సెప్టెంబర్ 29 నుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం బీట్ ను దాటవేయవద్దు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, గుండె జబ్బుల వల్ల జరిగే అనర్థాలను వ్యాధి లక్షణాలను నివారణ పై అవగాహన కల్పించటమే అని అన్నారు. పిడికెడు గుండె మానవుని జీవితాని్న నిర్దేశిస్తుందని అన్నారు. గుండె మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం. ఇది శరీరంలో ఛాతి, ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది. గుండె ఆక్సిజన్ పోషకాలను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది అని అన్నారు. మారిన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల వల్ల వయసు మరియు లింగ భేదము లేకుండా, ఎక్కువమంది గుండె సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. గుండెలోని రక్తనాళాల్లోని బ్లాకులు పూడికల వల్ల రక్తప్రసరణకు అవరోధం ఏర్పడి,రక్తాన్ని గుండె సరఫరా చేయలేక పోతుంది. దీని ఫలితంగా హార్ట్ ఎటాక్ (గుండెపోటు) వస్తుంది. వ్యాధి రావడానికి గల కారణాలు మధుమేహము, బిపి,అధిక బరువు,శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి ఎక్కువగా ఉండడం, ధూమపానం మద్యపానం సేవించడం వల్ల, అధిక కొవ్వు పదార్థాలు మరియు మైదాతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన గుండెపోటు వస్తుంది అని అన్నారు. లివ్యాధి లక్షణాలు -గుండెలో ఆకస్మికంగా నొప్పి రావడం, అది మెడ వరకు ప్రాకడం, ఆకస్మికమైకం మరియు వికారం, శరీరమంతా చెమటలు పట్టి చల్లగా అయిపోవడం, ఇబ్బంది పడడం చాతిలో నొప్పి ప్రారంభమై క్రమంగా ఎడమ చేయి ఎడమ దవడ కుడి చేయి వరకు ఈ నొప్పి వ్యాపిస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉంటే గుండె సాధారణం కంటే ఎక్కువగా కొట్టుకుంటుంది అని తెలియజేశారు.'ఆరోగ్యమే మహాభాగ్యం' కావున కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతులలో ఉంటుంది. నివారణ చర్యలు మధుమేహం కొలెస్ట్రాల్ నియంత్రణలో పెట్టుకోవాలి. ధూమపానం మానేయాలి శారీరక శ్రమ వ్యాయామం ప్రాణాయామం ధ్యానం మరియు నడక వంటి నిత్య కృత్యాలు కనీసం 40 నిమిషాల పాటు చేయాలి. ఫాస్ట్ ఫుడ్,శీతల పానీయాలు, మరియు కేలరీలు అధికంగా ఉన్న ఆహార పదార్థాలను మానివేయాలి. రెడ్ మీట్ పూర్తిగా మానేయాలి. వంట నూనెలు తక్కువగా వాడాలి. తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, డ్రైఫ్రూట్స్, మొలకలు, తృణధాన్యాలు చేపలు, గుడ్లు, పాలు , పాల ఉత్పత్తులు వాడాలి. రోజు కనీసం 6 నుండి 7గంటలు గాఢ నిద్రపోవాలి. ఈ జాగ్రత్తలు పాటించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అనితెలియజేశారు. సంవత్సరమునకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. 2డ్ ఈ సి ఓ పరీక్షలు చేయించుకోవాలి,అలాగే గుండెపోటు వచ్చినప్పుడు హాస్పరిన్ టాబ్లెట్ చెప్పరించాలి. అలాగే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని బిపి, షుగర్ , 2డి ఈ సి ఓ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్ సీనియర్స్ సిటిజెన్ వెల్ఫేయిర్ అసోసియేషన్ నాయకులు ప్రొఫెసర్ జయంత్ కుమార్, జి నరసింహారావు , వేణు మోహన్ రావు , పాండురంగయ్య ,కాశీ విశ్వనాథ్ , వి యాదయ్య మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, కొక్కుల జనార్ధన్, పాలం శ్రీను, శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, ప్రేమ్ సింగ్ హాస్పటల్ ప్రతినిధి జాకీర్ , శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ శిల్పారామములో బతుకమ్మ దసరా ఉత్సవాలు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ లో శిల్పారామం నవరాత్రి, బతుకమ్మ %డ% దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్ల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట,గుజరాతీ,ఉప్పాడ, బనారస్,కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. రష్మీ సచిదానందా శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, గణపతి స్తుతి, అంబ స్తవం, దేవి కృతి మొదలైన అంశాలను ఆకాంక్ష, సాయి నేహా, సంభవి, వేదాంసీ, సిరి లు ప్రదర్శించారు. బాల త్రిపురసుందరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాహి పాహి బాలగణపతి, కామాక్షి స్తుతి,భావయామి రామలింగేశ్వరం, కామాక్షి స్వరజతి, నటరాజ స్తుతి,దేవీస్తుతి అంశాలను యజ్ఞశీక, ప్రియఃసిని సంజన, అనురిత, చైత్రహాసిని లు ప్రదర్శించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు.



# ఫ్యూచర్ సిటీని న్యూయార్క్ సిటీ కన్నా అద్భుతంగా చేస్తా



**-ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగ తీర్చిదిద్దడానికి ప్రభుత్వ కృషి**
**-ప్రపంచం చెప్పుకునే విధంగా ఫ్యూచర్ సిటీని నిర్మిద్దాం**
**- ఫ్యూచర్ సిటీ ని అడ్డుకునే కుట్ర చేస్తున్న ప్రతిపక్షాలు**
**- ఫ్యూచర్ సిటీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**
**- రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**



**మహేశ్వరం, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)** ఫ్యూచర్ సిటీని న్యూయార్క్ సిటీ కన్నా అద్భుతంగా చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగ తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అందుకు మీ అందరి సహకారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట్ లో భారత్ ఫ్యూచర్ సిటీలో మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడాని అన్నారు. చాలా మంది కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారు. నోటికొచ్చింది మాట్లాడుతున్నారు. ఇక్కడ నాకేదో భూములు ఉన్నాయని అందుకే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇది నా కోసమో, నా కుటుంబం కోసమో కాదు భవిష్యత్ తరాల భవిష్యత్తు కోసం చేపట్టిన కార్యం అన్నారు.

ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్ ను అభివృద్ధి చేశారు. ఆ తరువాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగిందని తెలిపారు. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని, ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయని, దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే

ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీ పట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నామని, రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం అని తెలిపారు. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోందని ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందామన్నారు. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని, నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా, రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దని, తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్న అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం అన్నారు. డిసెంబర్ నెలలో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తామని, ప్రపంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతానని, ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని, సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని భట్టి, శ్రీధర్ బాబు కు సూచన చేస్తున్నానని, 2026 డిసెంబర్ లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తి చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూసేలా ప్రపంచంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్ గా నిలిచేలా భారత్ ఫ్యూచర్ సిటి ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని. ఇప్పుడు ప్రణాళికా బద్ధమైన నగరం అనగానే అందరికీ చండీఘర్ గుర్తుకొస్తుందని, రాబోయే రోజుల్లో





ప్రణాళికాబద్ధమైన నగరం అంటే భారత్ ఫ్యూచర్ సిటీ గుర్తుకొస్తుందని అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ లివ్-లెర్న్ %-% వర్క్%-% ప్లే అనే కాన్సెప్ట్ తో పరిశ్రమలు, ఆసుపత్రులు, పాఠశాలలు, షాపింగ్ మాల్స్ అన్ని ఒకే చోట ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చేయబోతున్నాం. భావి తరాల కోసం, మన బిడ్డల కోసం, వారి బంగారు భవిష్యత్తు కోసం ఈ రోజు మనందరం కలిసి వేస్తున్న పునాదే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ అని తెలిపారు. ఇది 'నెట్ జీరో కార్బన్ సిటీ'. ఇక్కడ పచ్చదనం ఉంటుంది, కాలుష్యం ఉండదు. పరిశ్రమలు వస్తాయి, కానీ పర్యావరణానికి ఎలాంటి హాని జరగదు. రేపటి తరాల కోసం తెలంగాణ కోసం చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వంతో కలిసి నడవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుతున్నా. భారత్ ఫ్యూచర్ సిటి నిర్మాణంలో పాలు పంచుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మన్, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్పర్సన్ నిర్మల, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమీషనర్ కె. శశాంక, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు, వివిధ సంస్థల ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## గాయని వీణ ఆధ్వర్యంలో దుర్గా భవాని పూజ



**మేడ్చల్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలో దేవీ నవరాత్రి వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మేడ్చల్ మున్సిపాలిటీలో జర్నలిస్ట్ నవీన్ మాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో తెలంగాణ జనపథ గాయని సింగర్ వీణ భవాని శంకర్ బృందం ఆలపించిన భక్తి పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ గాయని వీణ మాట్లాడుతూ అమ్మవారి చల్లనిచూపు ప్రజలపై చూపాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో వీణ కుటుంబ సభ్యులు, ప్రమీల, నరేష్ కుమార్, ఝాన్సీ రాణి, నాగరాజు, అనుకి, వియన్, శరన్ తేజ్, శరన్ జీత్, గాయకుడు రమేశ్, విజ్జు(విజయ్) పెద్ద ఎత్తున భవాని మాలదరులు, రవీందర్ రెడ్డి, నర్సింగ్ ముదిరాజ్, అనిల్, ఆనంద్, అఖిల్, ముక్కెర మురళి కృష్ణ, వెంకీ , ప్రజలు పాల్గొన్నారు.

## టీపీసీసీ సీనియర్ నాయకులు ఆంజనేయులు ముదిరాజ్‌కు ఘన సన్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) సీనియర్ నాయకుడు, శ్రీ మహంకాళి మాదేశ్వరి ఉత్సవ సమితి దూద్ బౌలి అధ్యక్షులు సి. రాజేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జియాగూడ పురాణపుల్ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ గొడుగు అంజనేయులు ముదిరాజును శాలువా, పూలమాలతో స్థానిక యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ భక్తులు హోమం, కుంకుమార్చన, పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, భక్తులు ఉదయం సాయంత్రం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు అ-రవింద్ ముదిరాజ్, కే. సత్యనారాయణ, జె. సుదర్శన్ తో పాటు యువజన వివిధ రాజకీయ పార్టీ నాయకులు గొడుగు అంజనేయులు ముదిరాజును శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన చిలుకా



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆదివారం మీర్ ఖాన్ పెట్ లో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణం పనుల శంకుస్థాపనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను అందిస్తున్నారన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసిన పట్టించుకోకుండా ప్రజా పాలన ద్వారా ప్రజలకు లబ్ది చేకూరేలా నూతన ప్రణాళికలు రూపొందిస్తూ ముందడుగు వేస్తున్నారన్నారు.

## త్యాగానికి, ధైర్యానికి ప్రతీక షహీద్ భగత్ సింగ్.

**-షహీద్ భగత్ సింగ్ చరిత్ర యువతకు ఆదర్శం.**

**-సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్.**

**-సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా షహీద్ భగత్ సింగ్ 118వ జయంతి.**




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)**సీపీఐ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ నెమలి సర్కిల్ దగ్గర షహీద్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పువ్వుల మాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. సీపీఐ మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ భగత్ సింగ్! జ్వలించే నిప్పు కణిక, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలిట సింహ స్వప్నం అని గుర్తుచేశారు. అసమానతల పై ఎగిసిపడ్డ విప్లవ పతాకం అని అన్నారు. ఆనాడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్ల దొరలపై భగత్ సింగ్ చేసిన తిరుగుబాటు యావత్ దేశాన్ని అక్కర్శించింది. అని అన్నారు. నేటి యువత భగత్ సింగ్ ఆశయా సాధనకు పాటుపడకుండా అయన మార్గంలో నడవ కుండా మతోన్మాదనికి, మత్తుపదార్ధాలకు బానిసలుగా మారుతున్నారు అని అన్నారు. కనుక ప్రతి ఒక్కరు భగత్ సింగ్ ఆశయా సాధనకు పాటుపడాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య, పీ. దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాశం నరసింహారావు ని సన్మానించిన శ్రీలక్ష్మీనరసింహస్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గోనెమోని శివ శంకర్



**మహేశ్వరం, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం ని యోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల జన్నైగూడ శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి విచ్చేసిన పిస రిస్ట్ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాశం నరసింహారావు ని శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గోనెమోని శివ శంకర ముదిరాజ్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ పాశం నరసింహ రావు ని ఘనంగా సన్మానించారు. పై ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నరసింహారావు మరి ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ వారు పిట్టల శ్రీశైలం, ఉప్పునూతల యాదయ్య ప ంతులు మురళి కృష్ణ, శ్రీనివాసరావు, మునగని నవీన్, ఎరుకల సహదేవ్, లాలయ్య, తుల సురేష్ గౌడ్, కందికంటి బాబు, గోనెమోని శ్రీకాంత్, దొండ శ్రీశైలం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ హార్ట్ డే సందర్బంగా 'వాకథాన్-అవగాహన' కార్యక్రమం




**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** రెనోవా హాస్పిటల్స్, లంగర్ హౌస్, హైదరాబాద్‌లోని రెనోవా హాస్పిటల్స్ ఎదురుగా ఉన్న బాపుఘాట్‌లో ఆదివారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 3 కి.మీ. నడకథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఆ తర్వాత గుండె ఆరోగ్యం, నివారణ సంరక్షణపై అవగాహన సెషన్ జరిగింది. ముఖ్య అతిథిగా టోలిచౌకి డివిజన్‌లోని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫియాజ్ హాజరై ఆరోగ్య చిట్కాలు, పిల్లలకు మంచి తల్లిదండ్రుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని రెనోవా హాస్పిటల్స్ డైరెక్టర్ డా.టి.వి. నాగేష్, డైరెక్టర్ డా.శివ కుమార్ నిర్వహించగా డా.ఆరిఫ్ హుస్సేన్ హాజరయ్యారు. సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.షోయబ్ అహ్మద్, నివారణ సంరక్షణ, అధిక బరువు శిక్షణ కంటే క్రమం తప్పకుండా కార్డియో వ్యాయామాలు, యువకులలో గుండె జబ్బులు పెరుగుతున్న సంఘటనల అవసరాన్ని వివరించారు. ఆరోగ్యకరమైన గుండెను కాపాడుకోవడానికి డా.నగేష్ ఆచరణాత్మక ఆరోగ్య చిట్కాలను పంచుకోగా అడ్మిన్ బృందం నుండి డా.జబివుల్లా గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో స్వీయ సంరక్షణ, రోజువారీ జీవనశైలి దినచర్యల ప్రాముఖ్యతను వివరించారు. బిజినెస్ డెవలప్‌మెంట్ హెచ్ఓడీ షేక్ మొహ్సిన్ నేతృత్వంలోని బిజినెస్ డెవలప్‌మెంట్ బృందం, సయ్యద్ లతీఫ్ ఖాద్రీ, ముష్తాక్, సుభాన్, ఘౌస్, ప్రమోద్, అరుణ్, పవన్ కళ్యాణ్ చారి, పవన్ కళ్యాణ్ యాదవ్ మద్దతు ఇచ్చారు. సంతోష్ బాబు యోగా శిక్షకులు, పార్క్ అసోసియేషన్ సభ్యులు, వందలాది మంది ప్రజలు వాకథాన్‌లో పాల్గొన్నారు.

# శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా శాకాహార ర్యాలీ**








**చేవెళ్ల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని, ఆయుష్షు పెంచుకోవచ్చని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో పిరమిడ్స్ స్పీరిచ్యూవల్ సొసైటీ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నడిమోల్ల శంకర్ అధ్యక్షతన అహింస మెగా శాఖాహార ర్యాలీ నిర్వహించారు. మెగా శాఖాహార ర్యాలీలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి శాకాహారం ఎంతో దోహదపడుతుందన్నారు. శాఖాహారం అనేది ఆరోగ్యానికి ఆధ్యాత్మికతకు పకృతికి మిత్రమన్నారు. హింసా చోడో.. హంసా పకడో సిద్ధాంతం భారత దేశాన్ని అహింసాయుత దేశంగా మార్చుడానికి బ్రహ్మర్షి పత్రిజీ నేతృత్వంలో పిరమిడ్ సొసైటీ చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. మనమందరం శాఖాహారం అలవాటు చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దామని పిలుపునిచ్చారు. పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు నడిమోల్ల శంకర్ మాట్లాడుతూ... శాంతి, సహనాలు శాకాహారంతోనే సాధ్యమని, అన్ని మతాలు బోధించేది అహింసా మార్గమేనని తెలిపారు. ధ్యానం శాఖాహారంతో తాను సంపూర్ణ ఆరోగ్యం పొందానన్నారు. శాకారం పాటించడం ద్వారా శరీరానికి ఆరోగ్యం మనసుకు ప్రశాంతత కలుగుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పిరమిడ్ మాస్టర్ ఆధ్వర్యంలో జరిగిన శాఖాహార ర్యాలీలో జీవహింస మహాపాపమని మాంసాహారం వద్దు శాకాహారమే ముద్దు, దేవతల మార్గం శాకాహారమని స్పష్టంచేశారు. చేవెళ్ళ మున్సిపాలిటీ కేంద్రంలో కెసిఆర్ గార్డెన్ మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ నిర్వహించి... ధ్యానం సర్వరోగ నివారిణి, ఆరోగ్యం కొరకు శాకాహారులుగా మారండి అని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, భీమయ్య, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, మిట్ట వెంకట రంగారెడ్డి, శ్రీశైలం, ప్రభాకర్, మహేందర్, పిరమిడ్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీవోస్ సంఘం, సహకార శాఖ కార్యాలయాల్లో బతుకమ్మ సంబరాలు



**-టీజీవో సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో ఏలూరి శ్రీనివాసరావు, వాకిలి లలిత, దీపారెడ్డి**

**-సహకార శాఖ కార్యాలయంలో బతుకమ్మ సంబరాల్లో జాయింట్ రిజిస్ట్రార్ డి.రమాదేవి, టీఎన్జీవో నగర అధ్యక్షుడు ఎస్.శ్రీరామ్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ గెజిటెడ్ అధికారులు కేంద్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. నాంపల్లిలోని గృహకల్ప భవన సముదాయంలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు డాక్టర్ జి. దీపారెడ్డి, కార్యదర్శి జక్కంపూడి సుజాతల నేతృత్వంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో వాకిటి లలిత శ్రీహరి, హర్ష శివ సేనరెడ్డి, ఇంద్రశోభన్, కన్వీనర్ జె. సుజాతతో పాటు వందలాదిగా మహిళా అధికారిణులు పాల్గొని బతుకమ్మ ఆడిపాడుతూ సందడి చేశారు. సహకార శాఖ అధికారుల సాంస్కృతిక సంఘం(కోకా) ఆధ్వర్యంలో నాంపల్లిలో బతుకమ్మ సంబరాలు జోరుగా జోషుగా కొనసాగాయి. సంఘం అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి వి. అంజలి, కార్యవర్గ సభ్యుల నేతృత్వంలో నిర్వహించిన సంబరాలకు ముఖ్య అతిథిగా జాయింట్ రిజిస్ట్రార్ డి. రమాదేవి, డిసిఓజె ప్రసన్న, గెజిటెడ్ ఆఫీసర్స్ ఎన్టీఓలు, టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షుడు ఎస్. రామ్, ఉపాధ్యక్షుడు వినోద్, సహకార శాఖ కార్యదర్శి విశాల్, భీమ్రాజ్, డి.సి.ఓ సభ్యులు పాల్గొని బతుకమ్మ, కోలాటాలు అడుతూ సందడి చేశారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
## - బండ్లగూడ జాగిర్, నార్సింగి లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు
## - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన దుర్గామాతకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దసరా పండుగను రాష్ట్ర పండుగ ప్రకటించి ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.



నవరాత్రులలో దుర్గామాత అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగేలా అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్, సురేష్ గౌడ్, రామకృష్ణారెడ్డి, సాగర్ గౌడ్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బాంబు బెదిరింపు

## విమానాశ్రయంలో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ తో ముమ్మరంగా తనిఖీలు
## ఎలాంటి పేలుడు పదార్థం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఆదివారం బాంబు బెదిరింపు చేశారు. దుండగులు. బాంబు ఉందంటూ ఈమెయిల్ పంపించారు దుండగులు. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టులో సిఐఎస్ఎఫ్, రక్ష సిబ్బంది డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారులు ప్రయాణికులను అప్రమత్తం చేశారు. ఎయిర్‌పోర్టు అధికారులు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రయాణికులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని ఎయిర్‌పోర్టు అధికారులు. కాగా, ఇటీవల కాలంలో పలు రాష్ట్రాల్లోని ఎయిర్‌పోర్టులకు దుండగులు మెయిల్స్ ద్వారా బెదిరింపులు చేస్తున్నారు. ఢిల్లీలోని పలు పాఠశాలలకు కూడా బెదిరింపు కాల్స్ చేసిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ అధికారులు అలర్ట్ అయ్యారు. అసలు ఈ కాల్స్ ఎవరూ చేస్తున్నారనే విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో జనం సామర్థ్యం ఉండే ప్రదేశాల్లో అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నర్కూడ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడిగా పెద్దోజి మాధవచారి ఎన్నిక

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కూడ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగిన విశ్వకర్మ సంఘం సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో విశ్వకర్మ సంఘం నూతన అధ్యక్షుడిగా పెద్దోజి మాధవచారి బాధ్యతలు చేపట్టగా, ఉపాధ్యక్షుడిగా కమ్మరి ప్రకాష్ చారి, జనరల్ సెక్రటరీగా పెద్దోజు సుదర్శన చారి, జాయింట్ సెక్రటరీగా పెద్దోజు అరవింద్, కోశాధికారులుగా కమ్మరి పాండు చారి, గౌతమ్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కమ్మరి నరసింహ చారి, శ్రీశైలం చారి, ప్రభు చారిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభ్యుల విశ్వాసానికి తగిన విధంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తాను. సమాజంలో విశ్వకర్మ వర్గం మరింత బలపడేలా కృషి చేయడం నా ప్రధాన ధ్యేయం అని స్పష్టం చేశారు. అందరి ఐక్యతే మన బలం. కొత్త కమిటీ అందరి సహకారంతో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడుతుంది అన్నారు. సంఘంలో



యువతను ముందుకు తీసుకువచ్చి, వారి ప్రతిభను వినియోగించుకోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నాం అని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటించి, సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం అని హామీ ఇచ్చారు.

# దుర్గామాత భక్తుల కోసం షెడ్డు నిర్మాణం

## - సొంత డబ్బులతో షెడ్డు నిర్మిస్తానన్న మాజీ జడ్పీటిసి మాలతి కృష్ణారెడ్డి



**చేవెళ్ల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో దుర్గామాత మాల వేసిన భక్తుల కోసం హనుమాన్ దేవాలయం ముందున్న స్థలంలో షెడ్డు నిర్మాణం కోసం గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు. దుర్గామాత భక్తుల సౌకర్యార్థం చేవెళ్ల మాజీ జెడ్పీటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి సొంత డబ్బులతో షెడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్న సుల్తాన్పూర్ గ్రామస్తులు

## అధికారుల అవినీతి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్లక్ష్యంపై బీజేపీ గర్జన



**మహేశ్వరం, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, బాలాపూర్ మండలం, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామం గత నాలుగు నెలలుగా మురుగునీటిలో మునిగిపోయి నరకయాతన అనుభవిస్తోంది. ఇళ్ల మధ్యలో డ్రైనేజీ నీరు చేరిపోవడంతో దుర్వాసన, దోమల బెడద, రోగాలు విపరీతంగా పెరిగినా అధికారులు చేతులు కట్టుకొని కూర్చున్నారు. ఎన్నిసార్లు విన్నవించినా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఒక్కసారైనా గ్రామం వైపు చూడలేదు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మడుగులు దాటుతానని హామీ ఇచ్చిన సబితా గారు, ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రజలను గాలికే వదిలేశారని గ్రామస్థులు మండిపడ్డారు. ప్రజా సమస్యల పట్ల సున్నా శాతం శ్రద్ధ చూపుతున్న సబితా ఎమ్మెల్యే కుర్చీపై హక్కు లేదు అని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలు బహిరంగంగా ప్రశ్నిస్తూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా సుల్తాన్పూర్ గ్రామంలో ఒక్కసారి కూడా దోమల పొగ కొట్టలేదు. కానీ అధికారులు మాత్రం దోమల పొగ బిల్లులు శాంక్షన్ చేశారు. ఆ డబ్బులు ఎక్కడ పోయాయి? ఎవరు మింగేశారు? ఈ అవినీతి కబంధాన్ని బయట పెట్టకపోతే బీజేపీ ఊరుకోదు" అని తీవ్రంగా హెచ్చరించారు. బీజేపీ నాయకులు సూటిగా స్పష్టం చేస్తూ డ్రైనేజీ సమస్య తక్షణమే పరిష్కరించకపోతే, సుల్తాన్పూర్ గ్రామం నుంచి పొంగిపొర్లుతున్న మురుగునీటిని మున్సిపల్ కార్యాలయం ముందు పోసి మోతాదైన నిరసన చేపడతాం అని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ గర్జిస్తోంది %–% ప్రజల సమస్యలపై మౌనం వహించే అవినీతి పాలనను మట్టికరిపించక మానదని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ళ గూడం రామకృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవార్ శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, ఎన్ను యాదిరెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రామాచారి ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం మురళీధర్, రెడ్డి గూగుల్ల నరసింహ, హనుమంత్ రెడ్డి, గుండె నాగార్జున, మంగపతి నాయక్, వరికుపల మలేష్, వరికుపల రవి, ఓరుసు లక్ష్మయ్య, కొంతం మధుసూదన్ రెడ్డి, వినోద్ కిరణ్ రాజ్, పవన్ పటేల్ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శివ గంగ ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### మహాచండీ దేవి హోమం కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చెర్మన్ అల్లే కుమార్ దంపతులు





**మహేశ్వరం, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ శివ గంగ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానం శ్రీ రాజా రాజేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవం సందర్భంగా ఆదివారం ఏడవ రోజు న శ్రీ మహాచండీ దేవి అలంకరణ లో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఉదయం 5:30 గంటలకి సుప్రభాత సేవ పంచామృతభిషేకం,సహస్రనామార్చన శ్రీ మహాచండీ దేవి హోమం మంత్రం పుష్పం తీర్థ ప్రసాద వితరణ చేశారు. హోమం పూజ కార్యక్రమం లో ఆలయ చెర్మన్ అల్లే కుమార్ దంపతులు,అన్న దాతలుగా కాట్రవత్ లోకేష్ ధర్మపత్ని సబితా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మోదీని రాకేష్, వెంకటేష్ ,దినేష్ బాలయ్య , మల్లేష్ , కారొళ్ల చందు యాదగిరి మరియు అర్చకులు వీరేశం రాజు ఆలయ ఈఓ మురళి కృష్ణలు పాల్గొన్నారు.

## అమ్మవారి కృప కటాక్షాలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
- మైలార్దేవుపల్లి డివిజన్‌లో దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** అమ్మవారి కృప కటాక్షాలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీ, పద్మశాలిపురం, బుద్వేల్ తోపాటు కాలనీలో దుర్గామాత అమ్మవారి మండపాలలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని,ప్రగతి కాలనీలో నిర్వహించిన భరతనాట్యం కార్యక్రమంలో గెలుపొందిన చిన్నారులను ఘనంగా సత్కరించి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సందర్భంగా ప్రజలందరికీ దేవి శరన్నవరాత్రి మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ పండుకొని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు, గజ్జల కృష్ణ యాదవ్, మహేందర్, సత్తి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రంజీస్ అమృత కళాక్షేత్రం కూచిపడి వారు పావని, నరేష్‌గౌడ్, బ్రహ్మణి, భావన, మనీషా, సంహిత, ఆద్య శ్రీవల్లి, ప్రణవి, జాహ్నవి, రస్మిత కిశిఖ, క్రిత్విక, రోహి, ప్రేరణ, బబ్లూ, ఏన్ను శంకర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణారెడ్డిపై అడ్డగోలుగా అవినీతి ఆరోపణలు!

- ఏసీబీకి పట్టుబడడంతో వెలుగులోకి
- చిరు వ్యాపారులపైనే ఆయన ప్రతాపం
- బడా నిర్మాణాల జోలికి వెళ్ళని టిపిఎస్ రాధాకృష్ణారెడ్డి



### - ఆయనకు లంచం ఇస్తే చాలు అంతా సెట్ రైట్

**మేడ్చల్, నెంబర్ 28 (ప్రజాజ్యోతి):** తాజాగా హెచ్ఎండిఏ అనుమతులతో ఏర్పాటు చేసిన గంగస్థాన్ వెంచర్ ప్రహరీ గోడలు కూల్చకుండా ఉండేందుకు రూ. ఐదు లక్షల లంచం డిమాండ్ చేసి, 3 లక్షల 50 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎల్లంపేట టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ టి. రాధాకృష్ణారెడ్డి అడ్డంగా అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. సదరు లంచగొండి అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడడంతో టిపిఎస్ రాధాకృష్ణ బాధితులు సంతోష పర్యంతమయ్యారు. తెలిసి తెలియక తాము చేపట్టిన నిర్మాణాలలో చిన్నపాటి అవకతవకలు ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి ఇబ్బందులకు గురిచేసి లక్షల్లో లంచం డిమాండ్ చేశారని ఆయన బాధితులు వాపోయారు. సదరు అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు లంచం తీసుకుంటూ పట్టుబడడంతో మేడ్చల్ మున్సిపాలిటీలోని పలువురు రాధాకృష్ణారెడ్డి బాధితులు సంబరాలు సైతం చేసుకున్నారు. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి పోస్టింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో కాగా ఆయన గత రెండున్నర సంవత్సరాలుగా మేడ్చల్ మున్సిపాలిటీ ఇన్చార్జి టౌన్ ప్లానింగ్ సూపర్వైజరుగా బాధ్యతలు నిర్వహించారు. అయితే ఎల్లంపేట్ మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడింది, ఇక్కడ కూడా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా రాధాకృష్ణారెడ్డికి ఇన్చార్జి బాధ్యతలను సంబంధిత శాఖ అప్పగించింది.

### బడా నిర్మాణాల జోలికి వెళ్ళని రాధాకృష్ణారెడ్డి

ఆయన విధులు నిర్వహించిన మూడు మునిసిపాలిటీల పరిధిలోను ఎక్కడ కూడా బడా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆయా మున్సిపాలిటీల స్థానికులు ఆరోపించారు. లంచం ఇవ్వని వ్యక్తులు, రోడ్ ఎన్క్రోచ్మెంట్లే టార్గెట్గా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి వ్యవహరిస్తారని, అక్రమంగా బడాబడా నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎలాంటి చర్యలు ఆయన తీసుకోలేదని పలువురు చెబుతున్నారు.



రాధాకృష్ణారెడ్డి రూపాయలు కోట్లలో లంచాల వసూళ్లకు పాల్పడ్డారని పలువురు మీడియా దృష్టికి తీసుకువచ్చారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు వారి దర్యాప్తులో భాగంగా రాధాకృష్ణారెడ్డి అవినీతి సొమ్మును వెలుగులోకి తెస్తారని, ఆయనపై సస్పెన్షన్ విధించకుండా ఉద్యోగం నుండి ప్రభుత్వం తొలగించాలని పలువురు డిమాండ్ చేశారు.

### ఆయనకు లంచం ఇస్తే చాలు అంతా సెట్ రైట్

నిర్మాణం చిన్నదైనా పెద్దదైన ఆయనకు లంచం ఇస్తే అంతా ఆయనే చూసుకునేవాడని, ఉన్నతాధికారుల దృష్టి కూడా అతను లంచం తీసుకున్నటువంటి నిర్మాణాలపై దృష్టి సాధించకుండా చేయగల సత్తా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డికి సొంతమని విశ్వసనీయ వర్గాల నుండి సమాచారం. పలు సందర్భాల్లో బాధ్యతగా వ్యవహరించాల్సిన ఈయన చట్టాన్ని అదునుగా చేసుకొని కేవలం డబ్బులకు లొంగి అక్రమ నిర్మాణాలకు కూడా వత్తాసు పలికినట్లు తెలుస్తోంది. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాధాకృష్ణారెడ్డికి సుమారు ఐదు కోట్లు విలువగల విల్లా ఉందని తెలుస్తోంది. ఆయన చేసే ఉద్యోగానికి సంపాదించిన అక్రమ ఆస్తికి ఎలాంటి పొంతన లేదని, ఇలాంటి అవినీతి అధికారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి వారిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయకుండా ఉద్యోగ బాధ్యతలనుండి భర్తరఫ్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారుల తనిఖీలు

- బ్యాంకాక్ నుంచి వచ్చిన వ్యక్తి అరెస్టు
- వ్యక్తి వద్ద విదేశీ వన్యప్రాణులు స్వాధీనం







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుంచి వన్యప్రాణులు తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన లోకేష్ అనే వ్యక్తి బ్యాంకాక్ నుండి ఇండిగో ఎయిర్లైన్స్ (6%జు%- 1068) అభిమానంలో హైదరాబాద్ వచ్చేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో దిగాడు. దీంతో కస్టమ్స్ అధికారలకు అనుమానం వచ్చి అతని లగేజీ బ్యాంకు తనిఖీలు చేయగా లగేజీ బ్యాగులు విదేశీ వన్యప్రాణులు ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. నిందితుడు వద్ద నుంచి విదేశీ సరఫల జాతికి చెందిన ఆరు డబ్బాలలో వేసి తరలిస్తున్నట్లు గుర్తించారు. అతని వద్ద నుండి విదేశీ పాములు బల్లులు అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన పల్లె వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)** ఈనెల 25 తారీకు జాతీయ మహాసభలో మాజీ ఎమ్మెల్యే పల్లె వెంకట్ రెడ్డిని జాతీయ కార్యదర్శిగా ఎన్నికైనందుకు బాలాపూర్ మండల సమితి తరపున బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డిని. మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల కారర్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి, బాలాపూర్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్, లెనిన్ నగర్ శాఖ కార్యదర్శి పిచ్చి రాజు, బాలాపూర్ మండల గిరిజన సమైక్య కార్యదర్శి శత్రు నాయక్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు**
**- కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** కారును వెనకాల నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు పై చోటుచేసుకుంది. ఆర్జీఐఏ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా నుండి దేవరపల్లి అశోక్ కుమార్ హైదరాబాద్ వచ్చేందుకు తన సోదరుడు ఉదయ్ కుమార్ రెడ్డి (%ూా 29 దీఖ% 5005) కారులో హైదరాబాద్ మణికొండ కు బయలుదేరి వెళుతుండగా శుక్రవారం అర్ధరాత్రి శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డుపై తాను ప్రయాణిస్తున్న కారును వెనకాల నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో కారులో ఉన్న దేవరపల్లి అశోక్ కుమార్ అక్కడికక్కడే మరణించగా, కారులో ఉన్న మరో ఇద్దరికి గాయాలు కావడంతో శంషాబాద్లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్టు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# సాయిరాం కాలనీని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

**- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సాయిరాం కాలనీవాసులు**



**పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** సాయిరాం కాలనీలో సిసి రోడ్లు వేసి, వరద నీరు కాలనీలోకి రాకుండా చర్యలు చేపడుతానని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. పరిగి మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో గల సాయిరాం కాలనీలో 15 ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని కాలనీ అధ్యక్షులు కిషన్ నాయక్, పెద్దలు దుర్గాప్రసాద్, పోతే దార్ మదన్మోహన్ చారి తదితరులు సమస్యలను పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలో గల సమస్యలను లికిత పూర్వకంగా రాసి ఎమ్మెల్యేకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో అంతర్గత సిసి రోడ్లు లేక కంకర తేలి తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా అధ్వానంగా ఉందని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి వానాకాలంలో కొత్తచెరువు వరద నీటికి కాలనీలో సగానికి పైగా ఇండ్లు జలదిగ్బంధంలో ఉంటున్నాయన్నారు. వరద తగ్గేవరకు ఇళ్ల నుంచి బయటికి వెళ్లలేని దుస్థితిలో ఉంటున్నామని ఎమ్మెల్యేలతో మొర పెట్టుకున్నారు. కొత్తచెరువు నుంచి వచ్చే అలుగు కాలువను సీసీ తో ఎత్తు నిర్మించితే తప్ప కాలనీకి వరద ముప్పు తప్పదు అన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మీ వార్డ్ ఇన్చార్జి ఎజాస్ ఎప్పటికప్పుడు కాలనీ సమస్యను తమ దృష్టికి తీసుకు వస్తున్నారన్నారు. వెంటనే కాలనీలోని సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం అందజేత కార్యక్రమంలో సాయిరాం కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, ఠాగూర్, శ్రీనివాస్, పోతే దార్ బ్రహ్మం, బస్వరాజ్, రాఘవేందర్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పాలన ప్రపంచానికే ఆదర్శం





**-పలు రంగాలలో సేవలందించిన వారికి ఘన సన్మానం**
**-దేశప్రగతికి అందరూ భాగస్వాములవ్వాలి**
**-రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్**

**తాండూరు సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి :** – భారత ప్రధాని నరేంద్ర మోడీ పలనా ప్రపంచ దేశాలకే ఆదర్శమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విశిష్ట ఆహ్వానితుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్( మాజీ ఎంపీపీ ) బాలేశ్వర గుప్తా హాజర య్యారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు వివిధ రంగంలో ఉత్తమ సేవలందిన వారిని బిజెపి పార్టీ తరపున ఘనంగా సన్మానించి అభినందిం చారు. అనంతరం వారు మాట్లాడుతూదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలకే ఆదర్శమని గుర్తు చేశారు. దేశంలో పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఆదరణ పొందాయని చెప్పారు. సమాజంలో విశిష్ట సేవలు చేస్తున్న వ్యక్తులనందరిని ఏకధాటి పైకి తీసుకువచ్చి దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలన్నది బిజెపి లక్ష్యం అన్నారు. నేటి యువత బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానందా రెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్ , పెద్దింటి నవీన్ కుమార్, బాలి శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్,గాజుల శాంతు కుమార్, సుదర్శన్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుజుంటుపల్లి వెంకటేష్, కార్యదర్శి బొప్పి శ్రీహరి , ఓబీసీ మోర్చా నాయకుడు జహీర్ అబ్బాస్ , మైనారిటీ మోర్చా నాయకుడు ఘనపూర్ వెంకటయ్య, బిజెపి కార్య కర్తలు తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

**విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి దంపతులు**



**మహేశ్వరం, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష ురాలు సుగుణ రెడ్డి దంపతులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ విజయ ువాడ కనకదుర్గ అమ్మవా రిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షురాలు సుగుణ రెడ్డి దంప తులు అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గాకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి



హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భావితరాలకు తెలిసేలా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గుంటి నగేష్ కోరారు. శనివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటి నాగేష్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజి ప్రజా సేవకే జీవితం అంకితం చేశారని, ఆయన జీవితం తెలంగాణ సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. తొలిదశ, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ కృషి చేశారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చరణ్ దాసు ధనుంజయ, పెండెం నరసింహారావు , విజయ్ తదితరులు బాపూజికి నివాళులర్పించారు.

## జవన్గి గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు

**బషీరాబాద్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి జీవన్గి గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు గ్రామస్తులు కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల చంద్రమ్మ భర్త సాయప్ప చెందిన ఇల్లు శనివారం అర్ధరాత్రి ఇటీవీపు గోడపడిపోవడం జరిగింది అక్కడున్న కాలనీవాసులు తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షానికి గోడలు పూర్తిగా దెబ్బతిని ఈపు గోడ మొత్తం పడిపోయిందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితురాలు ఎనుముల చంద్రమ్మ ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ చేస్తుంది

### -సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు వికారాబాద్ జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ సూచన



**మోమిన్ పెట్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తన శక్తిని ప్రదర్శించేందుకు సిద్ధమవుతోంది. ప్రజాసేవ, సమాజ అభివృద్ధి, సమాన హక్కుల కోసం పోరాటమే తమ లక్ష్యమని పార్టీ నాయకులు జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ తెలిపారు. స్థానిక సమస్యలను పరిష్కరించి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే తమ ప్రధాన ఎజెండాగా ఆయన ప్రకటించారు. ప్రజల మద్దతుతో బీఎస్పీ విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం" అని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు

## ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**మోమిన్ పెట్ సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి))** ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు ఆదివారం మోమిన్ పెట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో సర్వేనెంబర్ 216, 208 పక్కన ప్రభుత్వ భూమి పరంపోగు భూమిని దుర్గం చెరువు గ్రామానికి చెందిన నాయకులు కబ్జా చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి రాజకీయ నాయకులు కబ్జా చేసి వాడుకోవడం జరుగుతుందని అలాంటి ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులు వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిని తొలగించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో నాయకులే ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ప్రభుత్వాధికారులు సహకారంతో రాజకీయ నాయకులు మిత్రవీగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామస్తులు ఎందుకు ఆక్రమించావు అంటే నా ఇష్టం అన్న విధంగా మాట్లాడుతారని వారి దగ్గరికి గ్రామస్తులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అధికారుల చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని విడిపించాలని కోరారు

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య



**కొడంగల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్ :** దశాబ్దాలుగా బీసీలు స్థానిక సంస్థలలో తమ హక్కుల కోసం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కోసం సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు మన్నే బసవరాజ్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూజాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు %=%. కృష్ణయ్య పోరాట ఫలితంగా గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలోని 243 డి.(6) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని వినియోగించి బీసీలకు స్థానిక సంస్థల్లో 40 రెండు శాతం రిజర్వేషన్లు అమలుకు నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయం . అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తే బీసీలు వ్యతిరేకించలేదు , కానీ 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొంతమంది బీసీలను అనగదొక్కడానికి కుట్రలు చేయడం దుర్మార్గమైన చర్యగా బీసీ సంఘం తరపున ఖండిస్తున్నాం దేశానికి స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా చట్టసభల్లో రిజర్వేషన్లు లేవు కనీసం స్థానిక సంస్థలు అయినా బీసీలకు రిజర్వేషన్లు ఉండకూడదా అని మేము ప్రశ్నిస్తున్నాం ఎవరైతే కోర్టుకు వెళ్లారో వారిని సామాజికంగా బహిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ సంఘం తరపున హెచ్చరిస్తున్నాం . ఇకనైనా బీసీల జోలికి వస్తే బీసీల బలమేంటో చూపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా,

### -దొండ్రంపల్లి రమేష్,

**ధారూర్ సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి)** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పేద,మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందరికీ అందేలా కృషి చేస్తానని అంటున్న యువ నేత దొండ్రంపల్లి రమేష్,ఈ సందర్భంగా దొండ్రంపల్లి రమేష్ మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తానని గత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కోసం అంకిత భావంతో ఎల్లవేళలా శ్రమించి పార్టీ మనుగడ కోసం కష్టపడ్డానని కష్టం వచ్చిన నష్టం వచ్చిన పార్టీని వీడకుండ గ్రామస్థాయి లో గ్రామంలో పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని గత అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం పనిచేశానని అన్నారు.తన సొంత పనులను సైతం పార్టీ గెలుపు కోసం పక్కన పెట్టి రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు లోను కాకుండా తన సొంత ఎజెండాతో పార్టీ కోసం నిరంతరం పని చేశానని స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ ప్రజలు పార్టీ హై కమాండ్ ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నడిపిస్తానని గ్రామంలో ఉన్న సమస్యలు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి స్పీకర్ సహాయంతో గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని గతంలో కూడా నా కుటుంబంలోని మా సొంత అన్న దొండ్రంపల్లి వెంకటేశం కాంగ్రెస్ పార్టీకి ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ పార్టీకి సుమారు 30-40 సంవత్సరాలు పనిచేసి మంచి గుర్తింపు



తెచ్చుకున్నాడని దురదృష్ట వశత్తు మన మధ్యలో లేడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు అధిష్టానం అవకాశం కల్పిస్తే ఎంపీ టీ సీ , సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తానని పేదపేద ప్రజలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఆశయంతో ప్రజల మధ్యలోకి వస్తున్నానని ప్రస్తుతం కూడా పార్టీలో కొనసాగుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో మెంబర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ అందరి ఆశీర్వాదాలతో ముందుకు వెళ్తున్నానని గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే గ్రామానికి 24 గంటలు ఎల్లవేళల అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అంటున్న యువనేత దోడ్రంపల్లి రమేష్,

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం





**మోమిన్ పెట్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి )** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ పాలమూర్ విభాగ్ భౌద్దిక్ ప్రముఖ్ – కట్ట ప్రభాకర్ లి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మోమిన్ పెట్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మాణిక్ ప్రభు మందిర్ దగ్గర ఆర్యవైశ్య మండపం లవిజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లిఅంరాది రాంరెడ్డి పాల్గొన్నారు..

# రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేయడమే!

### కాంగ్రెస్, బీజేపీలు దొందు దొందే
### ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
### బీసీ కమీషన్ మాజీ సభ్యుడు నూలి శుభప్రద్ పటేల్



**తాండూరు సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :** –రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరో సారి మోసం చేయడం కోసమే 42శాతం రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళుతుందని రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ సభ్యుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నూలి శుభప్రద్ పటేల్ ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా తాండూరు పట్టణంలోని ఎన్ఎస్ పి ట్రస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించినట్లు జీఓ విడుదల చేసి మరోసారి మాయలో పడేసిందని విమర్శించారు. కేవలం 42 శాతం రిజర్వేషన్లు అంటూ ప్రకటించి కాలయాపన చేయడం కోసమే ఈతంగమంతా అని దుయ్యబట్టారు. ఇలాంటి తప్పుడు జీఓలను ఎలాగైనా కోర్టు కొట్టేస్తుందని తెలిసి కూడ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో తమిళనాడు తరహాలో చట్టం చేసి రిజర్వేషన్లను ప్రకటించి బీఆర్ఎస్ పార్టీ నుంచి మద్దతు కోరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిందని గుర్తుచేశారు. రిజర్వేషన్ల కోసం చట్టం చేసి కేంద్రానికి పంపిస్తామని చెప్పిందని, అనుకున్నట్లుగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు చట్టం చేసి కేంద్రానికి పంపితే పెండింగ్ అక్కడ పెండింగ్ లో ఉండిపోయిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానించిన బిల్లులు కూడ గవర్నర్ వద్ద పెండింగ్ లోనే ఉండిపోయాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీఓలు జారీ చేస్తే ఆయన ముఖ్య అనుచరుడు మాధవ రెడ్డి మాత్రం జీఓలపై హౌస్ మోషన్ పిటిషన్ ద్వారా కోర్టుకు వెళ్లారని ఆరోపించారు. ఓ చేత్తో రిజర్వేషన్లు ఇచ్చినట్లే అడ్డుకునే కుతంత్రాలు కూడ వారే చేస్తున్నారని విమర్శించారు. సీఎంతో పాటు మంత్రులతో కూడ సన్నిహిత సంబంధాలు ఉన్న మాధవ రెడ్డి కోర్టు కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై జీఓ జారీ చేస్తే కోర్టు కొట్టేసిందని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడెలా జీవోలను జరచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు భాను,సిద్దిఖి, శ్రీధర్, నరేష్ గౌడ్, మనోహర్ లు ఉన్నారు.